
18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్


శనివారం 15 మార్చి 2025 పేజీలు 8

## ఫుల్ జోష్‌లో ...
# హోలీ సంబురాలు

### వైభవంగా...రంగుల పండుగ రంగోళి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: హోలీ పండగను శుక్రవారం మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు సాంప్రదాయబద్ధంగా ఆనందోత్సాహాల నడుమ వైభవంగా జరుపుకున్నారు. కోలాహలంగా ఒకరిపై మరొకరు రంగులు చల్లుకొని ఆనందాన్ని పంచుకున్నారు. హ్యాపీ హోలీ అంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలువుకున్నారు. చిన్న, పెద్ద, యువతీ యువకులు, రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. కేరింతలు కొడుతూ, నృఎత్యాలు చేస్తూ మిఠాయిలు తినిపించుకున్నారు. దీంతో పలు ప్రాంతాల్లో హెూలీ సందడి నెలకొ ంది. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని మిగతా 2లో

## కూకట్‌పల్లిలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్, జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కూకట్ పల్లి మున్సిపల్ ఆఫీస్ దగ్గర జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ సౌజన్యంతో అల్పాహారం పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ కొల్లాశంకర్ , సత్యసాయి ,అడబాల షణ్ముఖ , బలిజేపల్లి శంకర్ రావు ,పులగం సుబ్బు, మూసాపేట్ డివిజన్ జనసేన నాయకులు సుదర్శన్, వెంకటస్వామి, కిరణ్ రెడ్డి, అంజిబాబు, తిరుపతిరావు, సంతోష్, కుమార్, లక్ష్మీనారాయణ, రఘు తదితరులు పాల్గొన్నారు.



## 'సిరి' వరల్డ్ రికార్డు సత్తా!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ః సిరి ఆర్ట్ గ్యాలరీ' 30యేళ్ళ కృషి సత్తా వరల్డ్ రికార్డును సొంతం చేసుకుంది! సిరిస్వామి దంపతులు మహిళా చిత్రకారులతో పెయింట్స్ వేయించారు. 118మహిళలు వేసిన పెయింట్స్‌ను జేఎన్‌టీయూఫైన్‌ఆర్ట్స్‌కళాశాల(మాసబ్‌ట్యాంక్)లో ప్రదర్శనకు ఉంచారు. రిటైర్డ్ జడ్జి డా.కే.మంజుశ్రీ 'సిరి'ని అభినందించింది.ఈ మెగా పెయింటింగ్ ఎగ్జిబిషన్ దార్ల బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు దక్కింది. ఈమేరకు దార్ల నాగేశ్వరరావు పేర్కొన్నారు.గ్యాలరీ నిర్వాహకులు సిరిస్వామి, శివకుమారిలను ఈ సందర్భంగా దార్ల అభినందించారు.ఐఏఎస్ అనితారాజేంద్ర, ఎంకేఆర్ ఆశాలత ,డా.వై.రమాప్రభ, అనిల,వాసంతి,లక్ష్మి,లలిత,బాలాదిత్య, మోషే అతిథులుగా పాల్గొన్నారు. చొక్కాపు వెంకటరమణ సమన్వయ కర్తగా వ్యవహరించారు

## చైతన్య మహాప్రభువు 539వ ఆవిర్భావ వేడుకలు

- హరే కృష్ణ నామ సంకీర్తనతో మార్మోగిన ఇస్కాన్ అత్తాపూర్ ప్రాంగణం
- తరలివచ్చిన 5 వేల మందికి పైగా భక్తులు,
- రోజంతా అన్నదాన కార్యక్రమం నిర్వహణ



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, కృఎష్ణ నామాన్ని విశ్వ వ్యాప్తం చేసేందుకు కృఎషి చేసిన మహానుభావులు, కృఎష్ణ భగవానుడికి ప్రతిరూపంగా భావించే చైతన్య మహాప్రభువు 539వ ఆవిర్భావ తిథి అంగరంగ వైభవంగా జరిగింది. శుక్రవారం హైదరాబాద్ అత్తాపూర్ లోని ఇస్కాన్ ఆలయంలో హరే కృఎష్ణ నామ జపంతో మార్మోగిపోయింది. దాదావు 5 వేల మందికి పైగా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జయంతి ఉత్సవాల్లో భాగంగా ఉదయం 7.30 గంటలకు దర్శన హారతి నిర్వహించారు. 8 గంటల నుంచి శ్రీ చైతన్య మహాప్రభు లీలలపై ఆధ్యాత్మిక ప్రవచనాలు జరిగాయి. సాయంత్రం 5.30 గంటలకు మహా అభిషేకం, ఆరున్నరకు చప్పన్ భోగ్ నైవేద్యం, 7 గంటలకు గౌర హారతి ఇచ్చారు. 7.30 గంటల నుంచి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు.శ్రీ చైతన్య మహాప్రభువు , పవిత్ర భగవన్నామమైన హరే కృష్ణ హరే కృఎష్ణ కృఎష్ణ కృఎష్ణ హరే హరే హరే రామ హరే రామ రామ రామ హరే హరే అనే మంత్రాన్ని సాముహిక నామ సంకీర్తన మిగతా 2లో

# చైతన్య మహాప్రభువు 539వ ఆవిర్భావ వేడుకలు

**మొదటి పేజి తరువాయి** :ద్వారా వ్యాప్తి చేశారు .ప్రస్తుత కలియుగంలో ఈ మంత్రం తారక మంత్రంగా శాస్త్రం చెబుతుంది. అందుకే ఇది మహా మంత్రంగా ప్రసిద్ధి పొందింది. హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఉన్న అత్తాపూర్లోని ఇస్కాన్ ఆలయం ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నిలయంగా పరిఢవిల్లుతోంది.వేలాది మందికి స్ఫూర్తి దాయకంగా నిలుస్తోంది. 2021లో ఈ ఆలయం ప్రారంభమైంది. రాధా మాధవ, గౌర నితాయి, జగన్నాథ్ బలదేవ్ సుభద్రలకు ఇది నిలయం. ఇక్కడ కృష్ణ జన్మాష్టమి, రాధాష్టమి, నరసింహ చతుర్దశి, వైకుంఠ ఏకాదశి, గౌర పూర్ణిమ, రామ నవమి వంటి అన్ని ప్రధాన వైష్ణవ పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుతారు.ఇక్కడ ప్రతినిత్యం అన్న ప్రసాద వితరణ జరుతుతుంది. 2 వేల మందికి పైగా భక్తులకు దీన్ని పంపిణీ చేస్తారు.దీంతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తు న్నారు. ఇస్కాన్ వ్యవస్థాపక ఆచార్య ఎ.సి. భక్తి వేదాంత స్వామి ప్రభుపాద మార్గదర్శకత్వంలో సేంద్రీయ వ్యవసాయ ప్రాజెక్టుల అభివృద్ధి, గో సంరక్షణ,భగవద్గీత, భాగవతం వంటి వేద పుస్తకాల పంపిణీ చేపడుతున్నారు. అలాగే, ప్రజలు సరళమైన, సంతోషకరమైన జీవితాన్ని గడిపేందుకు అవసరమైన బోధనలను చేస్తున్నారు .లక్షలాది మందిని ఆధ్యాత్మిక మార్గంలో నడిపించేందుకు అత్తాపూర్లోని ఇస్కాన్ ఆలయం వేదికగా నిలుస్తోంది.

# వ్యక్తి అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: బయటకు వెళ్తున్నానని చెప్పి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగేది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పుట్లూరు కు చెందిన సిద్ధంశెట్టి నరసింహారాజు ఈనెల 11న బయటకు వెళ్తున్నానని చెప్పి వెళ్ళాడు. వెళ్లేటప్పుడు మొబైల్ ఇంట్లోనే మర్చిపోయి వెళ్లాడు. సాయంత్రం అయినప్పటికీ ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల, తెలిసిన వారి వద్ద ఆరా తీసిన ఆచూకీ లభించలేదు. భార్య జయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరాష్ట్రీయ ప్రజా ప్రభుత్వ సేనా సంస్థాపకులు కువర్ రాకేష్,ఎం.దెసర్‌లాలు శుక్రవారం ప్రత్యేకంగా గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్‌ను మర్యాద పూర్వకంగాకల్సి బెంగుళూర్‌లో నిర్వహించే భగవాన్ మహవీర్ జయంతి వేడుకల్లో పాల్గొనాలంటూ ఆయనను ఘనంగా సత్కరించి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏమ్మెల్యే రాజాసింగ్‌నుకల్సిన వారిలో రిధేష్ జాగిర్దార్,నరేష్ పరేఖ్ జైన్,నరేష్ కవాడ్‌లు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



హయత్ నగర్, మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సూర్యాపేట జిల్లాకు చెందిన దాసరి ఉపేందర్ (50) ఆటోనగర్లో ఐచర్ ప్రైవేట్ కంపెనీలో అటెండర్ గా పనిచేస్తున్నాడు. శుక్రవారం పనులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా రోడ్డు క్రాస్ చేసే సమయంలో యాక్సిడెంట్ జరిగింది. పోలీసులు సన్ రై స్ హాస్పిటల్ కు తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేవాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

## ఫుల్ జోష్‌లో ...హోలీ సంబురాలు

**మొదటి పేజి తరువాయి** :వెంకటేశ్వర నగర్ కాలనీ లో బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కో- కోశాధికారి జీడి.బాలచందర్ గౌడ్ తన స్నేహితులు, కుటుంబ సభ్యులు, కాలనీ వాసులతో కలిసికట్టుగా హెూలీ పండుగను జరుపుకున్నారు. మౌలాలి హనుమాన్ నగర్ లో బీజేపీ సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి రంగులు పూసుకుని హోలి శుభా కాంక్షలు తెలియజేశారు.బీఆర్ఎస్ మల్కాజి గిరి సర్కిల్ జాయింట్ సెక్రటరీ జోగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో హెూలీ వేడుకలను సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా జరిగాయి. వినాయక్ నగర్ లో బీఆర్ఎస్ నేత గుత్తి చందు హోలి వేడుకలో పాల్గొని రంగులు పూసి శుభాకాం క్షలు తెలిపారు

★హోలి సంబురాలలో మాజీ మంత్రి మల్లన్న, ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి

హోలి సంబురాలలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి తమ కుటుంబ సభ్యుల తో కలిసి పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు రంగు లు చల్లుకుని, పాటలకు అనుగుణంగా డ్యాన్స్ చేసి హోలీ వేడుకలను ఆనందోత్సా హాలతో ఘనంగా జరుపుకున్నారు. సంతోషా నికి ప్రతీకగా నిలిచే ఈ హెూలీ పండుగను అందరం కలిసి ఎంతో ఉత్సాహంగా జరుపు కోవటం ఎంతో సంతోషంగా ఉందని వారన్నారు

## గౌతంనగర్‌లో ఘనంగా హోలీ సంబురాలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ లో కాంగ్రెస్ నేత బి.మోహన్ రాజు ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గౌతంనగర్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మోహన్ రాజు డివిజన్ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ వేడుకలో ఒకరినొకరు స్వీట్ తిని పించుకుని, ఒకరిపై మరొకరు రంగులు చల్లుకొని హ్యాపీ హోలీ అంటూ కేరింతలు కొడుతూ హోలి పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు.





హైదర్ నగర్ డివిజన్ శ్రీనివాస్ కాలనీలోని బిఎంఆర్ రెసిడెన్సీ లో హోలీ సంబరాలు కన్నుల పండుగగా జరిగాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండు గను చిన్న పెద్ద అందరూ కలిసి రంగులు చల్లుకుంటూ సంబు రంగా గడిపారు. డీజే పాటలు సంస్కృతిగా నృత్యాలతో వేడుకలు అంబరాన్ని అంటాయి. మధ్యాహ్నం అపార్ట్మెంట్ లో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమం లో అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్ నాయక్, మురారి, శ్రీనివాస్, ఆకుల వాసు, సుమన్ బాబూ, శ్రీహరి, విష్ణువర్ధన్ రెడ్డి చైతన్య కుమార్ రెడ్డి, నాగరాజు, గోపి కృష్ణ రెడ్డి, రమేష్, ఉన్నారు..

# సచివాలయనగర్‌లో రేపు స్వీటోన్ షో రూమ్ ప్రారంభం

## హాజరుకానున్న సినీ హీరోయిన్ అనన్య నాగళ్ల

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం సచివాలయనగర్ కాలనీలోని రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర ఉన్న శ్రీ కన్వెన్సన్ హాల్‌లో నూతన ఏర్పాటు చేసిన స్వీటోన్ సంప్రదాయ రుచుల స్వీట్ షో రూమ్ ఈనెల 16వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీ హీరోయిన్ అనన్య నాగళ్ల హాజరై షాప్‌ను ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

# హోలీ రంగుల కేళీ

## వెంగళరావునగర్‌లో సందడి చేసిన బాలికలు



హోలీ పండుగ నేపథ్యంలో ప్రజలు శుక్రవారం సంబురాల్లో మునిగి తేలారు. ఈ సందర్భంగా వెంగళరావునగర్ కాలనీ బాలికలు రంగులు పూసుకొని హోలీ ఆడుతూ సంద డి చేశారు. సీహెచ్.దివ్య సాయికీర్తి, ఎం.జాహ్నవి, పి.ప్రవళిక, జె.ప్రవళిక, మల్లీశ్వరి, పి.జాహ్నవి, సబిత, మేఘన్, ప్రశస్వి, యాస్మిన్ తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. **వెంగళరావునగర్, మేజర్‌న్యూస్:**

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్య ప్రకాష్ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దోనెపూడి సత్య ప్రకాష్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి . ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, శరత్, నాగేశ్వరరావు, లక్ష్మణ్, చిక్కం వంశీ, అనిల్, చందు, పాతూరు గోపి, సాయి శ్రీనివాస్ ,రాజేష్ రాయ్, దినేష్, జస్వంత్ , ప్రభాకర్, నాని, సురేష్, దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు



హైదారాబాద్, మేజర్ న్యూస్: హోలీ సందర్భంగా హైదరాబాద్ సన్ సిటి, రిచ్ మండ్ విల్లాస్ లో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. యువతి యువకులు ఒకరికొకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. ఇంద్ర ప్రకాష్, శైలేష్ రెడ్డి, శరత్ రెడ్డి, నాగం శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సికింద్రాబాద్ కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు సదా కేశవ రెడ్డికి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గుండేటి శంకర్ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రాము, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా హోలీ సంబురాలు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : హోలీ పండుగ భారతీయ సంస్కృతిలో ఎంతో ప్రత్యేకమైన పండుగ, రంగు రంగుల పండుగగా ప్రసిద్ధి చేందిన హోలీ పండుగ ప్రజల మధ్య ఆనందాన్ని ఐక్యతను ప్రేమను చాటిచెప్పే ఉత్సవంగా హోలీపండుగఆనందం, ఉల్లాసం సామరస్యానికి సంకేతంగా కొత్త సభారంభానికి చూచికగా జరుపుకునే పండుగ హోలీ... శుక్రవారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సఫ్దార్ నగర్ ఇ బ్లాక్‌లో హోలీ పండుగ ఆల్లాసంగా, ఉత్సాహంగా జరుపుకున్నారు. పిల్లలు, పెద్దలు అని తేడాలేంకుడా ఆనందంగా జరుపుకున్నారు.

## వసంత గమనంలో వచ్చే రంగుల హోలీ

- అందరి జీవితాల్లో ఆనందాల కేళీ తీసుకురావాలి
- స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవసంత గమనంలో వచ్చే రంగుల హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాల కేళీ కావాలని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ ఆకాంక్షించారు. సప్త వర్ణాల శోభితమైన పండుగ సమాజంలోని ప్రతి ఒక్కరు ఇంట ఆనందాలు వెల్లి విరిసే విధంగా ఉండాలన్నారు. రంగుల కేళి హోలీ వేడుకలలో భాగంగా వనస్థలిపురంలోని పలు కాలనీలలో జరిగిన వేడుకల్లో సంజయ్‌కుమార్ పాల్గొని కాలనీ వాసులకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో
వనస్థలిపురం హుడా కాలనీ శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం చైర్మన్ ఎన్. రాములు, హుడా కాలనీ మాజీ అధ్యక్షులు సత్యనారాయణ యాదవ్, కామేశ్వర్‌రావు, శీను, రాజు, మహేష్, రాము తదితరులు పాల్గొన్నారు.







హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్.బి నగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్ డివిజన్ చౌరస్తాలోని గ్రామ పెద్దలు అందరితో కలిసి జిహెచ్‌ఎం డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి హోలీ పండుగ సందర్భంగా గురువారం రాత్ర కామ దహనాన్ని చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రజలందరూ సంతోషంగా హోలీ పండుగను జరుపుకోవాలని, పండుగ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి శంకరయ్య,ౖా .యూసుఫ్,, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎ.పి.ఆర్ క్రిస్టల్ విల్లాస్‌లో ఘనంగా హోలీ వేడుకలు

## డాన్స్‌లు, సంప్రదాయ నృత్యాలతో సంబురాలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎ.పి.ఆర్ క్రిస్టల్ విల్లాలో శుక్రవారం రంగుల కేళి హోలీ వేడుకలు సంబురంగా జరిగాయి. విల్లాల్లోని పిల్లలు, పెద్దలు సుమారు 3 వందల మంది సంబురాల్లో పాల్గొని రంగులు చల్లుకుంటు వేడుకలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా కాలనీ వాసులు మిఠాయిలు పంచుకుంటు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పిల్లలు, పెద్దల సంప్రదాయ నృత్యాలు ఈ సందర్భంగా కాలనీ వాసులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు పండుగ విశిష్టతను వివరిస్తు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. హోలీ వేడుకలు ఘనంగానిర్వహించిన కాలనీ పెద్దలకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పి.వి.వి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి యం. అశోక్, ఉపాధ్యక్షులు రాంమోహన్, అంజిరెడ్డి, జాయింట్ సెక్రటరీలు సాగర్ కలాల్, షేక్ జావేద్ బాబు, కోశాధికారి వీరాస్వామి, జాయింట్ ట్రెజరర్ సురేష్‌కుమార్, సభ్యులు లక్ష్మికాంత్‌రెడ్డి, నీరజ, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ అనుకూల వాదులు మాలలు కారు, మనువాదులు

### డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు



సైఫాబాద్/ మేజర్ న్యూస్ : ఈనెల 19న జరగబోయే తెలంగాణా బడ్జెట్ సమావేశాల్లో ఎస్సి వర్గీకరణ పై మాల ప్రజా ప్రతినిధులు అనుకూలంగా మాట్లాడితే, వాళ్ళు మాల జాతికి చెందిన వారు కారని, వాళ్ళు కచ్చితంగా మనువాదులుగా మాలమహానాడు భావిస్తుందని పబ్బతి పేర్కొన్నారు. శుక్రవారం రవీంద్ర భారతి వద్ద డా. పబ్బతి మాట్లాడుతూ, అంటరాని తనాన్ని ఏ ప్రతిపాదికపై ఆధారపడి చేస్తారో ప్రభుత్వాన్ని ప్రశ్నించే వాళ్ళు, నిజమైన అంబేద్కర్ వాదులని, మిగతా వాళ్ళు మనువాదన్ని మోసే వాళ్ళని శ్రీకృష్ణ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎస్సి ల కు ఒక్కో రాష్ట్రము లో ఒక్కో గ్రూప్ ఉంటుంది. ఒక రాష్ట్రము లో ఒక కులం ఎస్సి జాబితాలో ఉంటే, మరో రాష్ట్రము లో అదే కులం బీసీ లేదా ఓసీ జాబితా లో ఉందనే నిజం తెలిసి కూడా నాయకులు పదవుల వ్యామోహం లో పడి వుట్టిన కులాన్ని మర్చిపోవడం అన్యాయం అని అయన మండిపడ్డారు.

## ఇందిరాపార్కులో 'బండారు' హోలీ సందడి...!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ఃముషీరాబాద్ నియోజకవర్గంలోని ఇందిరాపార్కులో తెలంగాణ రాష్ట్ర బీజేపీ స్పోక్స్‌పర్సన్ బండారు విజయలక్ష్మి హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. వాకర్స్ అసోసియేషన్ ఈ వేడుకను నిర్వహించింది. కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ ఈ వేడుకల్లో పాల్గొంది. బండారు విజయలక్ష్మి హోలీసంబరాల్లో మహిళలు ,యవతుల హోలీసంబరాల్లో సందడి చేసారు

## రంగుల హోలీ



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని హయత్ నగర్, మనసురాబాద్, నాగోల్ డివిజన్లో పరిధిలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. శుక్రవారం ఉదయం చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలీ సంబరాల్లో ఆయా డివిజన్లో పరిధిలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, వివిధ పార్టీల నేతలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



హోలీ పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ రెడ్డి మణివురి కాలనీలో కుటుంబ సభ్యులతో హోలీ సంబరాలు జరువు కున్నారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఆహ్లాద వాతావరణంలో రంగు రంగుల రంగ వల్లులు చల్లుకుంటూ ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలువుకొని జరువుకునే పండుగ హోలీ అని అన్నారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

## హోలీ సంబరాల్లో పాల్గొన్న ఉప్పల




హయత్ నగర్, మేజర్ న్యూస్: హోలీ వేడుకల్లో జిహెచ్ ఎంసి కార్మికులతో కలిసి టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, ఆర్యవైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు. నాగోల్ లో జరిగిన ఈ సంబరాల్లో ఆయన పాల్గొని జిహెచ్‌ఎంసి కార్మికులు, ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## యువకుడు అదృశ్యం




హయత్ నగర్, మేజర్ న్యూస్: సివిల్స్ కి ఢిల్లీ వెల్లి ప్రిపేర్ అవుతాను అని చెప్పి వెళ్లిన యువకుడు అదృశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్ నగర్ డివిజన్ నేతాజీ నగర్ కు చెందిన సభావత్ రంగస్వామి సివిల్స్ కు ప్రిపేర్ అవుతానని, ఇందుకోసం ఢిల్లీ వెళుతున్నాను అని చెప్పి ఆరు నెలల క్రితం వెళ్ళాడు. అప్పుడప్పుడు తన అక్కకు ఫోన్ చేస్తూ ఉండేవాడు. ఈమధ్య మొదటి గురించి ఆరా తీయగా హైదరాబాద్ లోనే ఉన్నట్లు తెలిసింది. అప్పటినుండి తన తమ్ముడి ఫోన్ స్విచాఫ్ వస్తుందని, అక్క ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

NOTICE
IN THE COURT OF THE
HON'BLE XX JUNIOR CIVIL
JUDGE, CITY CIVIL COURT AT:
O.S. No. 1028 of 2025
Between:
1) Estari Rohit Kumar S/o. Late Estari Ravinder Aged about 35 years, Occ: Business, R/o. Flat No.722, Block 3, Manasarovar Heights Phase 3 Manovikas Nagar, Secunderabad, Trimalagiri, Hyderabad, T.G.
2) Estari Rupasree D/o. Late Estari Ravinder W/o. Miryala Ajay Kumar, Aged about 32 years, Occ: Household, R/o. MIG 2-236, 9th Phase KPHB Colony, Kukatpally, Hyderabad, T.G. ...Plaintiffs
AND
1) Tahsildar, Balanagar Mandal, Hyderabad District, T.G.
2) All Concerned ...Defendants
To
All Concerned ...Defendant No.2
Please take notice that the above named Plaintiffs has filed the above suit for declaration of the legal heirs of the deceased the above suit is posed on 15.04.2025 at 10:30 AM in the above mentioned court, you have to appear in person or through an advocate on that day, otherwise you will be set exparte.
// By the order of the court //
T. ALI MIRZA, M.A.,LL.B., Advocate
# 22-8-362, Darulshifa,
Hyderabad, T.S.
Cell No.9849097653

# కిడ్నీ సమస్యలకు కామినేనిలో అత్యాధునిక రోబోటిక్ చికిత్సలు

## యూరాలజీ విభాగం డైరెక్టర్ డాక్టర్ సూర్యప్రకాశ్ సూచనలు



హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): గడిచిన దశాబ్ద కాలంగా వయసుతో సంబంధం లేకుండా చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు..అన్ని వయసుల వారికీ కిడ్నీ సమస్యలు బాగా ఎక్కువ అవుతున్నాయని కామినేని ఆస్పత్రి యూరాలజీ విభాగం డైరెక్టర్,సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్. వి. సూర్యప్రకాశ్ అన్నారు. కిడ్నీలకు సంబంధించిన సమస్యలన్నింటికీ కామినేని ఆస్పత్రిలో అత్యాధునికమైన రోబోటిక్ శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయని ఆయన చెప్పారు. ప్రపంచ కిడ్నీడే సందర్భంగా ఆస్పత్రి ఆధ్వర్యంలో శుక్రవారం ఒక ప్రత్యేక ప్యాకేజిని ఆవిష్కరించి, ఈ ఆయన మీడియాతో మాట్లాడారు. అధిక రక్తపోటు, మధుమేహం,నొప్పినివారణ మందులను అతిగా వాడడం, జీవనశైలిలో మార్పులు,జంక్ ఫుడ్, మాంసాహారాలు ఎక్కువగా తీసుకోవడం లాంటి కారణాల వల్ల ప్రధానంగా కిడ్నీ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయి. కామినేని ఆస్పత్రిలోనే రోజుకు సుమారు 40 మంది వరకు కిడ్నీ సంబంధిత సమస్యలతో వస్తున్నారు అన్నారు. యూరాలజీ, నెఫ్రాలజీ విభాగాల్లో కలిపి ఉన్న ఆరుగురు సీనియర్ వైద్య నిపుణులు వీరిని క్షుణ్ణంగా పరిశీలించి తగిన చికిత్సలు అందిస్తున్నాం. ఇటీవలి కాలంలో కిడ్నీల్లో రాళ్లు, పలు రకాల కణితులు, ప్రోస్టేట్ సమస్యలు ఉంటున్నాయి. కిడ్నీలు విఫలమైనవారికి ఇక్కడ అన్నిరకాల డయాలసిస్ సదుపాయాలు ఉన్నాయి. హీమోడయాలసిస్, పెరిటోనియల్ డయాలసిస్..ఇలా అన్నీ చేస్తున్నామని తెలిపారు. జీవన్మృతుల నుంచి అవయవాలు సేకరించి మార్పిడిచేసే కెడావర్ ట్రాన్స్ప్లాంటేషన్లు ఆస్పత్రిలో బాగా జరుగుతున్నాయి. గడిచిన 20 రోజుల్లోనే ఐదుగురికి ఇలా కిడ్నీలు మార్చాము. లైవ్ డోనార్ సర్జరీలు అయితే దాతకు కూడా లాప్రోస్కోపిక్ పద్ధతిలో చేస్తున్నాము. దానివల్ల సమస్య తక్కువగా ఉండి, త్వరగా డిశ్చార్జి అయ్యే అవకాశం ఉంటుంది. సీఎంఆర్ రోబో అనే అత్యాధునిక రోబో సాయంతో రోబోటిక్ శస్త్రచికిత్సలు చేస్తున్నట్లు తెలిపారు.వేసవిలో జాగ్రత్తలు తప్పనిసరి: గత కొన్ని సంవత్సరాలుగా వేసవిలో ఉష్ణోగ్రతలు బాగా ఎక్కువ అవుతున్నాయి. ఇలాంటప్పుడు తగినంత నీరు తీసుకోకపోతే శరీరంలో క్రిస్టల్స్ ఏర్పడి, అవి చివరకు కిడ్నీల్లో రాళ్లుగా మారుతాయి. ఈ సమస్య వేసవిలోనే ఎక్కువగా కనిపిస్తుంది. అందువల్ల రోజుకు రెండు లీటర్ల మూత్రవిసర్జన జరిగేలా నీళ్లు తాగాలని రోగులకు సూచిస్తున్నాము. అంటే రోజుకు మూడున్నర నుంచి నాలుగు లీటర్ల నీళ్లు తాగాలి. దాంతోపాటు ఆరంజ్, నిమ్మకాయ, దబ్బకాయ లాంటి సిట్రస్ జాతి ఫలాలను వీలైనంత ఎక్కువగా తీసుకోవాలి. వీటిలో ఉండే కొన్ని లక్షణాలు కిడ్నీల్లోరాళ్లు ఏర్పడకుండా అవుతాయి. వేసవిలో శరీరానికి తగినంత హైడ్రేషన్ అవసరం. అలాగే ఉప్పు వాడకం బాగా తగ్గించాలి. సోడియం ఎక్కువైతే అదే రాళ్లు ఏర్పడడానికి కారణం అవుతుంది. దాంతోపాటు అధిక రక్తపోటు, మధుమేహాలను అదుపులో ఉంచుకుంటే కిడ్నీ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు అని డాక్టర్ సూర్యప్రకాశ్ వివరించారు. సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, డాక్టర్. వి. విష్ణువర్ధనరెడ్డి మాట్లాడుతూ,శరీరానికి తగినంత వ్యాయామం ఇవ్వడంతో పాటు..మంచి ఆహారపు అలవాట్లు చేసుకోవాలి. సమతులాహారం తినాలి. తాజా పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు రక్తంలో ఆమ్లం మోతాదును తగ్గించి కిడ్నీలను కాపాడతాయి. వీలైనంత వరకూ ఇంట్లో వండిన ఆహారమే తినాలని సూచించారు. సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, ట్రాన్స్ప్లాంట్ ఫిజిషియన్ డాక్టర్. ఎ. సంతోష్కుమార్ మాట్లాడుతూ,కిడ్నీ వ్యాధుల తొలిదశలో పెద్దగా లక్షణాలేవీ ఉండవు. చివరి దశలో కిడ్నీలు పూర్తిగా విఫలమవుతాయి. జబ్బు ముదురుతున్న కొద్దీ లక్షణాలు బయటపడతాయి. నిస్సత్తువ, మూత్రంలో నురగ, రక్తం పడటం, పాదాలు, కాళ్ల వాపులు, ఆయాసం, రక్తపోటు బాగా పెరగడం వంటివి కనిపిస్తాయి. అందువల్ల ఇలాంటి లక్షణాలేవైనా గమనిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని చెప్పారు.

# మౌలాలి కార్పొరేటర్ ఇంట హెూలీ సందడి

## తరలి వచ్చిన కాలనీ వాసులు, బీజేపీ శ్రేణులు

## హెూలీ సంబురాలలో పాలు పంచుకున్న.. కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: హోలి పండుగ సంబురాలలో మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ దంపతులు పాల్గొని హిందూ బంధువులందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారి నివాసానికి కాలనీ ప్రెసిడెంట్లు, బీజేపీ ,కార్యకర్తలు తరలి రాగా పరస్పరం రంగులు పూసుకుని తన ఇంటి ఆవరణలో హోలి పండుగ సంబరాలు ఘనంగాచేసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..చెడుపై జరిపిన పోరాటంలో మంచి సాధిం చిన విజయమే హోలీ పండుగ అన్నారు. ప్రకృతిలో ఎన్నో రంగులు రోజు మనం చూస్తుంటాం. ఆ రంగుల ను చూసి కళ్ళు ఆస్వాదిస్తాయి. కళ్ళు మాత్రమే ఆస్వాదించే రంగులు సంవత్సరానికి ఒకరోజు ఒకరిపై ఒకరు ఆ రంగులతో ఆడుకోవడం, చల్లుకోవ డం ఒక వింత అనుభవం. ఈ అనుభూతి కేవలం హిందువులకే సొంతమని ఈ సంద ర్భంగా రంగుల పండుగ (హోలీ) శుభాకాం క్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్కే హౌసింగ్ సొసైటీ ప్రెసిడెంట్ పోసెట్టి , క్రియేటివ్ కాలనీ ప్రెసిడెంట్ లోకనాథం, మోహన్, గోకు ల్ నగర్ సెక్రటరీ లక్ష్మణ్ గౌడ్, నాయకులు కిరణ్, దళిత మోర్చా నాయకుడు మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో ఘనంగా హోలీ సంబురాలు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కార్యాలయం వద్ద శుక్రవారం హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ కార్యకర్తలు, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ రంగుల పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపు కున్నారు. ఆయనే స్వయంగా రంగులు పూసి హోలి శుభాకాంక్షలు తెలియజేశారు. హోలీ సందర్భంగా ఆయన తన కార్యాలయం ఎదుట ఉదయమే రంగులు చల్లుకుంటూ ఆనందంగా హోళి సంబరాల్లో పాలుపంచు కున్నారు. హోలీ పండుగ ఐక్యతకు, స్నేహానికి ప్రతీకగా నిలుస్తుందని కార్పొరేటర్ శ్రవణ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాముయాదవ్, దొమ్మాటి.సంతోష్ కుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు



# నల్లకుంటలో హోలీ వేడుకలు



హైదరాబాద్ / మేజర్ న్యూస్:నల్లకుంట సంక్షేమ సంఘం, ప్రతినిధుల అద్వర్యంలో, స్థానిక పాత రామాలయ పరిసరాల్లో, హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. శుక్రవారం జరిగిన రంగుల వేడుకల్లో కాలనీ ప్రతినిధులు గోపి ముదిరాజ్, జి లక్షణ్, పి ఎన్ చారి అధ్యర్యంలో మిఠాయిలు, పళ్ళు, చల్లని పానీయాలను ప్రజలకు అందించారు. కుల, మతాలకు అతీతంగా హోలీ పండుగను జరువుకున్నట్టే, ఇదే నెలలో వొస్తున్న రంజాన్ పర్వదినాన్ని సైతం అందరూ ఆస్వాదించా లని వారు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. పర్వదినాలు ఆయా, మతాల సంప్రదాయలకు, చరిత్రకు, విశ్వాసాలకు నెలవుగా నిలుస్తున్నాయన్నారు.రంగుల వెదజల్లుడులో, అందరూ సమానమనే అర్థం దాగుందన్నారు.

# రంగుల పండగ హోలీ శుభాకాంక్షలు

## తెలిపిన జిల్లా గణేష్ నేత



శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ లో కాలనీ వాసుల, శ్రేయోభిలాశులకు మధ్య కమదహనం చేసి హోలీ పండుగ శుభాకాంక్షలు డివిజన్ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్ నేత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామదహణంలో మనలోని ఈర్ష ద్వేషం అసూర్యను దహిపంపజేసి హోలీ పండుగతో కొత్త ఉత్సహంతో ప్రేమ అనురాగం ఆప్యాయతలమధ్య నూతన ఉత్సహంతో హోలీ పండుగ సహజ సిద్ధమైన రంగులతో జరువుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# మధురానగర్‌లో హోలీ వేడుకలు



హోలీ పండుగ నేపథ్యంలో మధురానగర్ వాసులు శుక్రవారం సంబురాల్లో మునిగి తేలారు. ఈ సందర్భంగా మధురానగర్ బీ-బ్లాకులో నవయువ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు అత్యంత ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. బీ-బ్లాకు వాసులు శ్రీకాంత్‌రెడ్డి, వంశీ కిరణ్, రాజేంద్రప్రసాద్, ధర్మారెడ్డి, ప్రియారెడ్డి తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

**వెంగళరావునగర్, మేజర్‌న్యూస్:**

# సంప్రదాయ రంగులతో వైభవంగా బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు

**సంప్రదాయ నృత్యాలు, సహజ రంగులతో ఇంజాపూర్, బిఎన్‌రెడ్డినగర్‌లలో ఉత్సాహంగా సాగిన బంజారాల హోలీ సంబురాలు**

**వసంత మాసం ఆగమనానికి గుర్తుగా వసంత కేళి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బంజారా వెల్ఫేర్ అసోసియేషన ఇంజాపూర్ వారి ఆధ్వర్యంలో మన సంస్కృతి సంప్రదాయాల ప్రతిబింబంగా వ చ్చినటువంటి హోళీ పండుగ ఉత్సవాలు ఆడుతూ, పాడుతూ నృత్యం చేస్తు రసాయన రంగులను వాడకుండా సహజ సిద్దమైన తీరొక్క రంగులనే ఒకరికొకరు చల్లుకుంటు పండుగు సంబురాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు నేనావత్ సూర్యనాయక్ మాట్లాడుతూ హోళి పండుగ ద్వాపర యుగంలో మోళికా అనే రాక్షసి అంతమైన రోజును పురస్కరించుకొని శ్రీ కృష్ణ పరమాత్ముడు ఉత్సవాలు జరుపుకున్నట్లు పురాణాలు చెబుతున్నాయని, వసంత మాసం ఆగమనానికి గుర్తుగా వసంత కేళి ఆడడం ఆనవాయితిగా వచ్చిందని చరిత్ర చెబుతుందన్నారు. ప్రకృతి అందాలకు కొత్తదనం తీసుకువచ్చే రంగుల పండుగ హోళీ, పెద్ద, చిన్నా తేడా లేకుండా ఊరూ, వాడ ఏకమైన ప్రేమ ఆనంద సోదరభావాన్ని పంచుకొని కామ దహనం చేసి తెల్ల వారు ఝామున ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటు శుభాకాంక్షలు తెలుపుకుంటు సంబరాల్లో మునిగి తేలుతూ పండుగను సంప్రదాయ బద్దంగా నిర్వహించుకోవడం గర్వకారణమని ఈ సందర్భంగా సూర్యనాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజాపూర్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, అధ్యక్షులు కిషన్ సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, కోశాధికారి రామలింగం నాయక్, ముఖ్య సలహాదారులు బాధ్యనాయక్, భాష నాయక్, శివ నాయక్, బద్యనాయక్, రాజ్ మకట్లాల్ నాయక్, బాలాజీ నాయక్, క్రిష్ణనాయక్, హేంలాల్ నాయక్, రమేష్ నాయక్, లాల్సింగ్‌నాయక్, శ్రీను నాయక్, భాస్కర్ నాయ్, హరిలాల్ నాయక్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు. బిఎన్‌రెడ్డినగర్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బంజారాదళ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆద్వర్యంలో .... బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సేవాలాల్ మహారాజ్ బంజారాదళ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆడుతూ, పాడుతూ నృత్యం చేస్తు రంగులను చల్లుకుంటు రంగుళ హోళీ ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బంజారాదళ్ నాయకులు సూర్య నాయక్ మాట్లాడుతూ హోళీ పండుగ దేశంలో ఎన్నో ఏళ్లుగా ఆనవాయితీగా వస్తుందని, చిన్నా, పెద్ద అందరు ఏకమై జరుపుకునే పండుగు రంగుల కేళీ అన్నారు. రంగుల హోళీని సంప్రదాయ బద్దంగా బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో తెలంగాణ సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయక్, గౌరవ అద్యక్షులు డా. బోడ గన్నా నాయక్, ఇస్త్రావత్ చందునాయక్, అధ్యక్షులుఆతులోతు రామకోటి నాయక్, ఉపాధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్, వర్కింగ్ ప్రసిడెంట్ నేనావత్ రవికుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి రాత్లావత్ భరత్ లాల్ నాయక్, కోశాధికారి భూక్య రామా నాయక్, సహాయ కార్యదర్శి రమావత్ రవి నాయక్, నిర్వాహక కార్యదర్శి కరంటోతు రమేష్ నాయక్, హుస్సేన్‌నాయక్, డా. రాము నాయక్, శంకర్ నాయక్, సాగర్ నాయక్, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 300 విలువ చేసే పిచ్చుక గూళ్ల సెట్, డాగ్ వాటర్ బౌల్స్ పంపిణీ

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః లయన్స్ క్లబ్ వనస్థలిపురం, జాగృతి అభ్యుదయ సంఘం స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆద్వర్యంలో మార్చి 20 ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా జాగృతి అభ్యుదయ సంఘం కార్యాలయంలో శుక్రవారం సన్నాహక సమావేశం జరిగింది. ఈనెల 16 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి వనస్థలిపురంలోని మీ సేవ ఎదురు రెడ్ వాటర్ ట్యాంక్ వెనుక ఉన్న శ్రీ గణేష్ కాన్ఫరెన్స్ హాల్‌లో 3 వందల రూపాయల విలువ చేసే పిచ్చుక గూళ్ల సెట్, డాగ్ వాటర్ బౌల్స్ పంపిణీ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి కల్గిన ప్రకృతి ప్రేమికులు కేవలం పేరు, మొబైల్ నెంబర్, కాలనీ పేరు వివరాలతో వాట్సాప్‌లో పొందిన గూగుల్ పామ్ విధిగా నింపి పంపాలని, వారికే ఈ పంపిణీ ఉంటుందని, వాట్సాప్ లో గూగుల్ లింక్ రాని వారు వేదిక వద్దనైనా పామ్‌ను నింపవచ్చని తెలిపారు. ఒక్కో ఫోన్ నెంబర్‌కు ఏదైనా ఒక్కటి మాత్రమే స్టాక్ ఉన్నంత వరకు ఇవ్వబడుతుందని, మీరు చెల్లించిన ఒక్క రూపాయి స్క్రీన్ షాట్ ను వి. గణేష్ 9666750383 ఫోన్ నెంబర్ వాట్సాప్‌కు పంపి ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవాలని, వేదిక వద్దకు పంపిణీ సమయంలో వచ్చిన వారికి మాత్రమే పంపిణీ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. మన ప్లేట్‌లోకి ఇపుడు ఆహారం వస్తుందంటే దాని వెనుక పిచ్చుకల పాత్ర ఎంతో ఉందని, అవి మన ఆహార పంటలను ఆశించి వచ్చే చీడ పురుగులను తినేసి మనకు పంట దిగుబడిని పెంచుతాయని నిర్వాహకులు తెలిపారు. సమావేశంలో లయన్స్ క్లబ్ వనస్థలిపురం అధ్యక్షులు విట్టా ధూరయ్య, జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్, ఎస్.జె.ఎస్ నందకిషోర్, అత్తులూరి మల్లికార్జున్‌రావు, యద్దనపూడి పద్మజ, పి. రవీందర్‌రెడ్డి, నీరజ్, డా. బొగ్గు సురేష్, విష్ణుమోహన్, సంధ్యారాణి, మంగపతిరావు, నర్సింహులు, లింగయ్య, మల్లికార్జున్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ గాయత్రినగర్‌లో సంబురంగా వసంత కేళి హోలీ వేడుకలు

- కాలనీ యువత ఆధ్వర్యంలో ఉత్సాహంగా సాగిన సంబురాలు
- వసంత మాసం ఆగమనానికి గుర్తుగా వసంత కేళి
- బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సూర్యనాయక్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ గాయత్రినగర్ కాలనీ యువకుల ఆధ్వర్యంలో హోళీ పండుగ వేడుకలు సంబుర ంగా సాగాయి. కాలనీ యుకులు సంప్రదాయ సహజ రంగులను వినియో గించు కుంటు వేడుకలు నిర్వహించారు. యువత ఒకరికొకరు రంగులు చల్లుకుంటు సంప్రదాయ నృత్యాలతో సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇంజాపూర్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్ మాట్లా డుతూ వసంత మాసం ఆగమనానికి గుర్తుగా వసంత కేళి ఆడడం ఆనవా యితీగా, సంప్రదాయంగావస్తుందని, ప్రకృతి అందాలకు కొత్తదనం తీసుకువచ్చే రంగుల పండుగ హోళీ అని, ప్రతి ఒక్కరిలో ఉత్సాహం, ఉరకలెత్తిస్తు, సోదర భావాన్ని పెంచే వేడుక హోళీ అని తెలిపారు. ఈకార్యక్రమంలో నర్సింహ్మానాయక్, శ్రీ కాంత్ నాయక్, కళ్యాణ్ నాయక్, లక్ష్మన్ నాయక్, రాజా అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మధురనగర్ బీజేపీ కార్యాలయం వద్ద చిన్నారుల హోలీ సంబరాలు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గం మధురనగర్ కాలనీ బీజేపీ కార్యాలయంలో హోలీ సందర్భంగా కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్ చిన్నారులకు రంగులు పంచి వారితో హోలీ పండుగ సంబరాలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో రఘు, సుకృత, సాయి యాదవ్ మరియు చిన్నారులు ఈ హోలీ సంబరాలలో సంతోషంగా పాల్గొన్నారు.



# మన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలి

## - మాధవరం కాంతారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ నందు హోళీ సంబరాలను భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు ఆ పార్టీ శ్రేణులతో కలిసి జరువుకున్నారు, ఇక ప్రతినిత్యం పార్టీ సేవా కార్యక్రమాలతో బిజీగా ఉండే తమ కాంతారావు కార్యకర్తలతో మమేకమై హోలీ సంబురాల్లో పాల్గొనడం క్యాడర్ లో మరింత జోష్ పెంచింది. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ ఐక్యతకు ప్రతీకగా నిలిచే రంగుల పండుగను ప్రతి ఒక్కరూ ఎంతో ఆనందంగా జరువుకోవాలని అన్నారు.. మన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకుంటూ భావితరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. సంప్రదాయ పద్ధతుల్లో సహజ రంగులను ఉపయోగించి హోలీ పండుగను జరువుకోవాలని ఆకాంక్షిస్తూ కూకట్ పల్లి ప్రజలందరికీ మాధవరం కాంతారావు హోళీ పండుగ శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్ గౌడ్, గోపి, సత్యనారాయణ, వెంకటరమణ, భగవంత్ రెడ్డి, గణేష్, శేఖర్, సాయి, వెంకట్, ప్రేమ్, చంద్రశేఖర్, గిరివర్థన్ రెడ్డి, శిరీష రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గానగర్‌లో ఘనంగా హోలీ సంబురాలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: హోలీ పండుగ ను శుక్రవారం మల్కాజిగిరి దుర్గానగర్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్. వినయ్ ఆధ్వర్యంలో ఘనంగా జరువుకు న్నారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా అంద రూ రంగులు పూసుకుని హ్యాపీ హోలి అం టూ పరస్పరం శుభాకాంక్షలు తెలువుకుం టూ ఆనందోత్సాహాలతో హోలీ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ...ఈ హోలి అందరి జీవితాల్లో రంగుల రంగుల హరివిల్లు వెలి విరియాలని, ప్రతి కుటుంబంలో సంతోషాలు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి సభ్యులు ఎన్.శాంతబాయి, ఎన్.ఉమారాణి, డి.అఖిల్, డి.శైలజ,డి. శ్రావ ణి, ఎన్.శైలజ, దివ్య, అర్జున్ తదితరులు పాల్గొన్నారు

# హస్తినాపురం డివిజన్‌లో అంబరాన్నంటిన హోలీ సంబరాలు




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలో హోలీ పర్వదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ వీధులలో సందడి చేశారు. రంగుల మాయమైన వీధులలో ప్రజలు పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలువుకుంటూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పోలీసుల సూచనలను పాటిస్తూ సహజ సిద్ధమైన రంగులనే చల్లుకున్నారు. కులమత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరు హోలీ పండుగను ఆస్వాదించారు. వసంత రుతువు ఆహ్వానిస్తూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రత్యేకగా రంగురంగులతో హోలీ పండుగ జరువుకోవడం సాంప్రదాయంగా వస్తుంది.

# పెద్దేముల్ మండలంలో ఘనంగా హోళీ సంబురాలు...



పెద్దేముల్ మండల మంబాపూర్‌లో హోళీ అడుతున్న గ్రామస్థులు.



గాజీపూర్‌లో చిన్నారులతో హోళీ ఆడుతున్న మాజీ సర్పంచ్ వీరప్ప.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 14):
పెద్దేముల్ మండలంలోని మంబాపూర్, గాజీపూర్, మారేపల్లి, జనగాం. రుద్రారం, ఇందూరు, కందనెల్లి, అడ్కిచెర్ల, తట్టెప ల్లి, జైరాంతండా, కోండాపూర్, నాగులపల్లి, గోపాల్‌పూర్, రుక్మాపూర్, ఆత్మూర్‌తో పాటు పలు గ్రామాలల్లో శుక్రవారం హోళీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. గురువారం రాత్రి ఆయా గ్రామాలల్లో గ్రామ శివారుల్లోని వీరాంజనేయ స్వామి దేవాలయాల వద్ద గ్రామ పెద్దల సమక్ష్యంలో కామ దాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఉదయం 9గంటల నుండి మధ్రాహ్నం 1గంట వరకు ఆయా గ్రామాలల్లో గ్రామ పెద్దలు, యువకులు హోళీ సంబరాలు జరుపుకు న్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలు , పురుషులు ఒకరి పై ఒకరు రంగులు చల్లుకోని హోళీ సంబురాలు జరుపుకున్నారు. పలు గ్రామాలల్లో రంగు ల దుకాణాలు వెలిశాయి. చిన్నారులు రంగులు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చుపారు. శుక్రవారం ప్రభుత్వ పాఠశాలకు



సెలవు కావడంతో విద్యార్థులు ముందస్తు వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్య క్రమంలో మండల నాయకులతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# బంజార భవన్‌లో హోలీ సంబరాలు



హోలీ సంబరాల్లో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్ :గిరిజన సోదరులు

కొడంగల్, మార్చి 14 (మేజర్ న్యూస్): కొడంగల్ పట్టణ శివారులోని సేవాలాల్ మహారాజ్ బంజార భవన్‌లో శుక్రవారం గిరిజన సోదరులు హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ.. హోలీ అంటే కేవలం రంగుల పండుగే కాదు..ఐక్యతను, ఆనందాన్ని పంచే పండగ అన్నారు. భారతదేశంలో భోగి, సంక్రాంతి, హోలీ లాంటి పండగలన్నీ ప్రకృతితో మనకున్న బంధాన్ని, మనుషుల మధ్య ప్రేమానురాగాల ప్రాధాన్యతను తెలియజేస్తాయన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్ సీఎం రేవంత్‌రెడ్డిపై తనకున్న అభిమానంతో చేయిపై ఉన్న టాటూకు రంగు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్, మాజీ ఎంపీటీసీ శంకర్‌నాయక్, రాజునాయక్, సేవ్యానాయక్, రవినాయక్, సామ్యానాయక్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.



## రంగుల సంబరం... ఉత్సాహంగా హోలీ వేడుకలు



అలియా బాద్‌లో..

శామీర్‌పేట్, మేజర్ న్యూస్ (మార్చి 14): హోలీ పండుగను మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఉత్సాహంగా జరుపుకున్నారు. చెడుపై మంచికి సాధించిన విజయానికి ప్రతీకగా, గురువారం సాయంత్రం కాముని దహనం నిర్వహించగా, శుక్రవారం ఉదయం నుంచి రంగుల ఉత్సవం ఘనంగా కొనసాగింది. మేడ్చల్ నియోజకవర్గంలోని శామీర్‌పేట్, కీసర, ఘట్‌కేసర్, మేడిపల్లి, మేడ్చల్ ఉమ్మడి మండలాలతో పాటు మూడు చింతలపల్లి మండలంలో హోలీ సందడి కనిపించింది. చిన్నా పెద్దా తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ, ఆనందోత్సాహంలో నృత్యాలు చేసుకుంటూ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పలుచోట్ల ప్రజా ప్రతినిధులు హోలీ వేడుకల్లో పాల్గొని, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. హోలీ ఉత్సవాలతో ఊళ్లన్నీ రంగుల హరివిల్లుగా మారాయి.



లక్ష్మాపూర్ గ్రామంలో..



కీసర మండలంలో ...

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

- పాంబండ గిరి ప్రదక్షిణలో భక్తులు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 14): ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండలం పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ శివారులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏకశిలా పర్వతంపై కోలువై ఉన్న శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి స్వాగత ద్వారం వద్ద ప్రత్యేక పూజలు చేసి నాలుగు కిలోమీటర్ల మేర కొండ చుట్టూ గిరి ప్రదక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎంతో పురాతన చరిత్ర కలిగిన శ్రీరామచంద్రుడు స్వయంగా ప్రతిష్టించిన రామలింగేశ్వర స్వామి కొలువైన ఉన్న పాంబండకి ప్రదక్షిణ చేస్తే మంచిదన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవా కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



గిరిప్రదక్షిణ చేస్తున్న భక్తులు

## అన్నోజిగూడలో ఘనంగా హోళీ సంబరాలు



హోలీ సంబరాలలో యువకులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 14) : పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బంజారా గోర్ సమాజ్ తండా వాసులు పెద్దలు యువకులు పిల్లలు శుక్రవారం రంగులు పోసుకుంటూ హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

## ఘట్‌కేసర్‌లో ఘనంగా హోలీ వేడుకలు





ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(మార్చి, 14): ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో శుక్రవారం హోలీ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీతో పాటు విలీన గ్రామాల్లో ఉదయం నుండి యువకులు, మహిళలు, చిన్నారులు, పెద్దలు కేరింతలు కొడుతూ రంగులు చల్లుకున్నారు. అవుశాపూర్‌లో మండల బీఆర్ఎస్ ప్రధానకార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి నివాసం వద్ద హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, స్నేహితులతో కలిసి ఆయన వేడుకలు జరుపుకున్నారు. ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## మోమిన్ కలాన్ గ్రామంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన బిజెపి అసెంబ్లీ కో ఆర్డినేటర్ వడ్ల నందు



ధారూర్, మేజర్ న్యూస్ (మార్చి 14): మండల పరిధిలోని మోమిన్ కలాన్ గ్రామంలో చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపి నిధుల తో అంజూరైన సిసి రోడ్డు పనులను దిశా కమిటీ సభ్యుడు, బిజెపి అసెంబ్లీ కో ఆర్డినేటర్ వడ్ల నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రజలకు అందిస్తుందన్నారు. బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పాండు గౌడ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు వివేకానంద రెడ్డి గ్రామ బిజెపి నాయకులతో కలిపి పనులను ప్రారంభించారు. అనంతరం మిత్రులతో కలిసి హోలీ పండగ జరుపుకున్నారు. ఇతర పార్టీల నాయకులు మోమిన్పేట్ మాజీ జడ్ పి టి సి సభ్యులు,నా చిన్ననాటి మిత్రులతో కలిసి హోలీ పండుగ సందర్భంగా ఆర్ శ్రీనివాస్, బస్వంతం మరియు బిజెపి యువ నాయకులు గణేష్,మహేష్, మాణిక్ రెడ్డిలతో కలిసి సంబరాలు జరుపుకున్నారు.

# యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసే బాధ్యత పాలకులదే

- భగత్ సింగ్ కలలుగన్న అవినీతి అక్రమాలు లేని సమసమాజ స్థాపనకు పౌరులంతా కృషి చేయాలి
- సామాజిక కార్యకర్త, కృష్ణ ప్రసాద్, శాస్త్రవేత్త




హైదరాబాద్,మేజర్ న్యూస్: యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసే బాధ్యత పాలకులదేనని, భగత్ సింగ్ కలలుగన్న అవినీతి,దోపిడీ, అక్రమాలు లేని సమసమాజ స్థాపనకు పౌరులంతా కృాఎషి చేయాలని శాస్త్రవేత్త, సామాజిక కార్యకర్త కృాఎష్ణ ప్రసాద్ పిలువునిచ్చారు. ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంత ని పురస్కరించుకుని శుక్రవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని క్రికెట్ గ్రౌండ్లో రెండవ రోజు ఏర్పాటు చేసిన భగత్ సింగ్ మెమోరియల్ టోర్నమెంట్ కు కృాష్ణ ప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. రెండవ రోజు పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు కరచాలనం చేసి అభినందించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త, సామాజిక కార్యకర్త కృాఎష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, దేశంలో, రాష్ట్రంలో ఎన్నో క్రీడలు అంతరించి పోతున్నాయని వాటిని గుర్తించి కాపాడాల్సిన బాధ్యత పాలకులదేనని వారు డిమాండ్ చేశారు.భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం చిరు ప్రాయంలోనే పోరాడి వీరమరణం పొందారని అటువంటి భగత్ ఆశయ సాధనలో నేటి యువత పాటుపడాలని అన్నారు. భగత్ కలలుగన్న అవినీతి, అక్రమాలు, దోపిడీ లేని సమసమాజ స్థాపనకు యువత నడుంబిగించాలని ఉద్ఘాటించారు నేడు దేశంలో అవినీతి, అక్రమాలతో కూడిన రాజకీయాలు సమాజాన్ని, రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేసేలా ఉన్నాయని, రాజకీయాలంటే కార్పొరేట్ శక్తులు మాత్రమే అనేలా అపహాస్యం చేసేలా ఉన్నాయని, సేవ చేయాలనే యువత ఆలోచన లను నేటి పాలకులు కుతంత్రాలతో నాశనం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. అందుకే ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులలో ఆర్థిక అరాచకాలు,నేరాలు చేసిన వారే ఉన్నారని ఇది మన దేశ భవిష్యత్ కు పెను ప్రమాదమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ,కె. ధర్మేంద్ర, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్,వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, కార్యవర్గ సభ్యులు మాజీద్, కళ్యాణ్,అనిల్,హేమంత్, బాలు, విజయ్ ,మహేష్, తో పాటు 10జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు నివ్వడం పుణ్యకార్యం : ఆకుల శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఇఫ్తార్ విందు నివ్వడం ఎంతో పుణ్యకార్యమని తద్వారా సాటి మనిషి ఆకలి విలువ తెలుస్తుందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేంద ర్ కుమారుడు ఆకుల శ్రవణ్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష చేపడుతు న్న ముస్లింలకు ఏంఏ రషీద్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం మౌలాలి పరిధిలోని 786 ఫంక్షన్ హాల్ లో ఇఫ్తార్ విందునిచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన శ్రవణ్ ను నిర్వా హకులు శాలువాలతో ఘనంగా సన్మానించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సందర్భంగా రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఎంతో నియమ నిష్టలతో కఠోర ఉపవాస దీక్ష చేస్తుం టారని,అలాంటి వారికి ఇఫ్తార్ విందునివ్వడం ఎంతో పుణ్యఫలమ న్నారు. ఈ కార్యక్రమానికి వివిధ వర్గాలు హాజరవుతుంటారని తెలిపారు. ఈ విందు ఐక్యతతకు స్నేహభావన పెంపుకు దోహద పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు అజయ్ గౌడ్, స్థానిక ముస్లింలు పాల్గొన్నారు

# కార్పొరేటర్ రోజా దేవి రంగారావు నివాసంలో హెూలీ సంబరాలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఈ రంగుల హోలీని ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ సహజ సిద్ధమైన రంగులతో జరువుకోవాలని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు సూచించారు. హోలీ పండుగ సందర్భంగా వారి నివాసం దగ్గర స్థానిక మహిళలు, పిల్లలు శానిటేషన్ సిబ్బందితో కలిసి హోలీ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హోలీ అనేది స్నేహం, ఐక్యత, ఆనందం యొక్క సంకేతం అని పేర్కొన్నారు. ఈ పండుగను అంతులేని తేడాలు మర్చిపోతూ, ప్రేమ ఐక్యతను పెంపొందించేలా ప్రకృాఎతి సిద్ధంగా తయారైన రంగులతో జరువుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ జీవితం హోలీ పండుగ లాగా రంగులమయం కావాలని కోరారు .

# రాబోయే రోజుల్లో తెలంగాణ గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయాలి

## బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షుడు భారత్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ సికింద్రాబాద్ అసెంబ్లీ సీతాఫలమండి డివిజన్ అధ్యక్షులు ఈ.వి. నరేష్ నివాసానికి బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్ విచ్చేసారు. ఈ సందర్భంగా భరత్ గౌడ్ మాట్లాడుతూ మన పార్టీలో అందరూ కలిసికట్టుగా కొత్త పాత చిన్న ఎద్ద అని తేడా లేకుండా పార్టీ బలోపేతానికి పార్టీ అభివృద్ధికి కృషి చేసి కలిసి కట్టుగా పనిచేయాలని అన్ని ఎన్నికలలో ఘనవిజయం సాధించే దిశగా పని చేయాలని రాబోయే రోజులలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ గడ్డపై జెండా ఎగురవేయాలని కోరారు. అలాగే డివిజన్ అధ్యక్షులు ఈ.వి. నరేష్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికై అందరితో కలిసికట్టుగా పనిచేసి డివిజన్లో భారతీయ జనతా పార్టీ జెండాడ ఎగురవేస్తానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు కంటెస్టెంట్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, సికింద్రాబాద్ అసెంబ్లీ కన్వీనర్ కందడి నాగేశ్వర్ రెడ్డి, ఆర్. కృష్ణమూర్తి, ప్రభు గుప్త, ఓబీసీ మోర్చా స్టేట్ రమేష్, గణేస్, నీలి శ్రీనివాస్, ఉమేష్ రేవంత్ శోభ రాణి, బీజేపీ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# హోలీ వేడుకల్లో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃహోలీ పండుగను పురస్కరించుకొని బిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని చైతన్యనగర్ బి.డి రెడ్డి గార్డెన్స్లో నిర్వహించిన గులాల్ ఫెస్ట్ కార్యక్రమంలో బిఎన్రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని కాలనీ వాసులకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరేష్యాదవ్, భార్గవ్తేజ, సందీప్, దుర్గాప్రసాద్, వినోద్కుమార్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



హోలీ పండుగ సందర్భంగా జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి జిహెచ్ఎంసి సానిటేషన్ సిబ్బందితో కలిసి హోలీ సంబరాలను జరువుకున్నారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కార్మికులకు రంగులు చల్లి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని వర్గాలను ఒక దగ్గరికి తెచ్చేది హోలీ పండుగ అని పేర్కొన్నారు. హోలీ పండుగను సంతోషంగా జరువుకోవాలని కోరారు....

**కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్**




హస్తినావురం డివిజన్ భూపేష్ గుప్తా నగర్ మదీనా మజీద్ దగ్గర మీర్పేట్ సీఐ నాగరాజు రంజాన్ పండుగ మరియు హోలీ పండుగ సందర్భంగా కొన్ని సలహాలు-సూచనలతో పాటు ప్రశాంత వాతావరణంలో పండుగలను జరువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కమిటీ సభ్యులు మొహమ్మద్ సయ్యద్, మదీనా మజీద్ కమిటీ సభ్యులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు. **కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్**

